633) దేసాళం / నటభైరవి

ప॥ అచ్యుతకృపాలబ్ధ మతియుగాక । మచ్చిక నాతడు సేసేమతకముగాక ॥

చ॥ నానాపాట్ల బడె నాడు కరి మకరిచే । హీనదెస ప్రహ్లాదుడు హిరణ్యుచే బాటువడె ।
పానిపట్టి హరి యది పరిహరించని వాడా । ఆనుక హరిదాసుల కంతటనే భంగమా ।

చ॥ తగిలి భీష్ముడు శరతల్పమందు నుండడా । అగడై విభీషణుడు అన్నచే దన్నువడడా ।
పగపాడే చూచుచుండ భాగవతులను హరి । తగినపుణ్యుల నిందు తప్పు లెంచవచ్చునా ॥

చ॥ మంతనాన నారదుడు మాయలకు లోనుగాడా । చెంతల నర్జునునకు చేతులు దెగిపడవా ।
ఇంతలో శ్రీవేంకటేశు డిట్టె వీని మన్నించడా । ఇంతటిమహానుభావు లిందుకు జడుతురా ॥